ADMISSIONS ARE IN PROGRESS 2024-25
Secretary & Correspondent
Bikki Venkateshwarlu
M.Sc (Physicis), M.Ed.
Join your kids with us & Empower their Academic Excellence with Ethical Foundations
INDIRA VIDYALAYA
Nursery to VII class, English Medium
Near Bodrai, Mahabubabad.
Cell: 9701912300, 9705412300

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 116 సోమవారం 28-04-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

# కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిట్లో ఫెయిల్



- ఆనాడు ఈనాడు ఏనాడూ అయినా తెలంగాణ కు విలన్ కాంగ్రెస్ ...
- ఏడాదిన్నర లో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు ..
- ఓరుగల్లు ధీరత్వానికి ప్రతీక .. రాణి రుద్రమ, సమ్మక్క సారక్కలే స్ఫూర్తి ...
- భూముల ధరలు ఏడాదిలోనే కుప్పకూలినయ్ ... హైడ్రా తో ఎవరిని బాగుచేసిండ్రు ...
- ఆపరేషన్ కగార్ వెంటనే ఆపి ప్రజలను చంపి వేసే చర్యలను వెంటనే మానుకోవాలి
- బిఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ వాఖ్యలు

**వరంగల్ ,ఏప్రిల్ 27:**
కాంగ్రెస్ ప్రభుత్వం అన్నిట్లో ఫెయిల్ ఆయేందని అడ్డగోలుగా హామీలు ఇచ్చి ఊరు ఊరుకు మ్యానిఫెస్టో బుక్కులు పంచి , బాండ్ పేపర్లు రాసి ఇచ్చి ప్రజలను వంచించారని బి ఆర్ ఎస్ పాలనలో దేశంలోనే నెంబర్ 1 గా తీర్చి దిద్దికున్న తెలంగాణ ను సర్వనాశనం చేశారని అలవి కానీ హామీలతో ప్రజలకు మాయమాటలు చెప్పి గద్దె నెక్కి నేడు నడ్డి విరగొట్టారని మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్ష కాంగ్రెస్ పై విరుచుకుపడ్డారు. ఆదివారం టిఆర్ఎస్ పార్టీ 25 వసంతం లోకి అడుగుపెట్టిన సందర్భాల్లో 15 లక్షల మంది ప్రజానీకం తో ఎల్కతుర్తి లో ఏర్పాటుచేసిన భారీ బహిరంగ సభను ఉదేశించి పార్టీ అధినేత తెలంగాణ రాష్ట్ర స్వప్నికుడు కేసీఆర్ మాట్లాడుతూ జనని జన్మ భూమిశ్చ స్వర్గ దపి గరియాసి అని పుట్టిన భూమి కన్నతల్లి ని ఏనాడూ మరిచిపోవద్దని సూక్తితో మొదలు పెట్టిన ప్రసంగం ఆసాంతం తెలంగాణ కుజరిగిన అన్యాయం వివక్షను వివరించారు , 1969 నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజలను ఏవిధంగా మోసం చేసిందో తెలిపారు, 2004 లో తెలంగాణ ఇస్తామని 10 ఏండ్ల లో ప్రజల కన్నీళ్లకు ఆత్మ బలిదానాలకు కారణమైన పార్టీ కాంగ్రెస్ అన్నారు . ప్రజల ఉసురు తీసుకుందని పదవుల కోసం పెదవులు మూసుకున్న తెలంగాణ నాయకులూ వున్నారని విమర్శించారు , నాడు అసెంబ్లీ లో తెలంగాణ పదం మాట్లాడితేనే తప్పుగా చూసి అసెంబీలో మానిటరింగ్ నుంచి పదాని తొలగించారని అన్నారు . చంద్రబాబు తెలంగాణ ప్రాంతం పై ఎంత వివక్ష చూపారో తెలుసనీ అన్నారు . తన పోరాటం ప్రజల సహకారం తో ఎన్నో ఏండ్ల కల నిజం చేసుకున్నామని తెలిపారు వచ్చిన తెలంగాణ ను బంగారు తెలంగాణ దిశా గా అడుగులు వేయించడానికి పడిన పాట్లు ప్రజలకు తెలుసు అని , అన్నారు ,2001 లో పార్టీ పెట్టి కొండలక్ష్మణ్ బాపు గారి సహకారం తో కార్యాలయాన్ని ప్రారంభించుకొని నేడు తెలంగాణ కు దిక్ సూచి గా మరమన్నారు . నాటి ఉద్యమ ప్రస్థానం నుంచి బి ఆర్ ఎస్ పది ఏండ్ల పాలన పై పూర్తి స్థాయిలో వివరించారు.

**10 ఏండ్ల పాలనలో కేసీఆర్ అభివృద్ధి పథకాల మంత్రం**

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి గా తాను ప్రజలకు అందించిన పథకాల గూర్చి మాట్లాడారు . రైతు లకు వాన చినుకులు పడే సరికి వారి ఖాతాల్లో రైతు బంధు టంచన్ గా పడేదని ఇది ఎవరుచెప్పలేదని , రైహి భీమా అందించి మరంచించిన రైతుల కుటుంబానికి అండగా నిలిచామని అన్నారు , వలసలతో నిండిన పాలమూరు జిల్లాను పంట రాసులు పొండే విధంగా కోయిల్ సాగర్ , నెట్టపాడు భీమా ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని ,10 లక్షల ఎకరాల సాగుకు సన్నదం చేశామన్నారు . ఉమ్మడి వరంగల్ జిల్లాకు దేవాదుల ప్రాజెక్టు తో నీళ్లు ఇచ్చామని లక్షల ఎకరా ల పంటసాగు రైతులు చేశారన్నారు. కేసీఆర్ కిట్లు తో తల్లి బిడ్డ క్షేమం కోసం ఎవరు మాకు చెప్పకుండానే మేము చేశామన్నారు .నాడు ఉమ్మడి రాష్ట్రంలో 3 మెడికల్ కళశాలలు ఉంటే నేడు 33 చేసుకున్నామని అన్నారు . జిల్లా కు మెడికల్ కాలేజ్ ఇచ్చింది మేమెకదా అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మల్లి కరువు కమ్ముకుందని అన్నారు. బంగారు తెలంగాణ ను చేసి పార్లమెంట్ సాక్షిగా , కాగ్ , రబీఐ లు ప్రశంసించె విధంగా తెలంగాణ నెంబర్ 1 గా తీసుకువస్తే ఏడాదిన్నర కాంగ్రెస్ పాలనా కాలంలోనే 14 వ స్తానం కు పడేశారని అన్నారు . ఆర్థిక అవసరాల కోసం యూనివర్సిటీ భూములు అమ్మడం ఏంటని ప్రశ్నించారు .. తెలంగాణ కు భాజపా పార్టీ వ్యతిరేకం అని తల్లి ని చంపి బిడ్డను బతికించారని అనడం వారి వివక్షతను చూపిస్తుందన్నారు. ఆపరేషన్ కాగర్ ను వెంటనే ఆపాలి కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులను అణచివేసే ధోరణి లో ఆపరేషన్ కాగర్ ను ప్రారంభించి అమాయక ప్రజలను చంపుతుందని చంపుకుంటూ పోతే ప్రజలు ఎవరు బతకరని ఈ ధోరణి మంచింది కాదని అన్నారు , శాంతి చర్చలకు పిలుపునిచ్చిన మావోయిస్టు పార్టీలతో చర్చలు జరుపాలని దాని కోసం కేంద్రం కి లేఖ రాస్తామన్నారు . కొంతమంది పోలీస్ అధికారులు అత్యుత్సహం చూపిస్తూ సభను అడ్డుకోవాలని చూస్తున్నారని మీరు బాధ్యత యుతంగా పనిచేయాలని ప్రభుత్వాలు వస్తూవుంటాయ్ పోతు ఉంటాయి మీరు మాత్రం ప్రజల పక్షాన ఉండాలన్నారు ,సభ ఏర్పాట్లను చుసిన హనంకొండ మాజీ ఎమ్మెల్యే వినయ భాస్కర్, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి మరో ఎమ్మెల్సీ రవీందర్ రావు సభ అధ్యక్షత వహించిన ఎర్రబెల్లి దయాకర్ రావు లను కేసీఆర్ అభిందనిచ్చారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాజీ మంత్రులు ఎమ్మెల్యే లు ఎమ్మెల్సీ లు మాజీ ఎమ్మెల్యే లు బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు 33 జిల్లాల నుచి వచ్చిన కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .



# ప్రపంచానికి దిక్సూచి తెలంగాణ

హైదరాబాద్, ఏప్రిల్ 27



అభివృద్ధిలోనే కాదు.. ప్రజాస్వామ్య పునరుజ్జీవనంలో సైతం ప్రపంచానికి దిక్సూచి తెలంగాణ అని ము ఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. హైదరాబాద్ వేదికగా హెచ్ఐసీసీలో 2 రోజుల పాటు జరిగిన భారత్ సమ్మిట్-2025 ముగిసిన నేపథ్యంలో ఆదివారం 'ఎక్స్'లో స్పందించారు. 'తెలంగాణ వేదికగా వందకు పైగా దేశాలు.. వందల ఆలోచనల సంఘర్షణలు.. లక్ష్యం ఒక్కటే.. ప్రపంచ ప్రజాస్వామ్యానికి ప్రాణం పోయడం. ప్రజల హక్కుల్లో.. సమానత్వాన్ని చాటడం. రాహుల్‌గాంధీ దిశానిర్దేశంలో.. అభివృద్ధిలోనే కాదు.. ప్రజాస్వామ్య పునరుజ్జీవనంలో సైతం.. ప్రపంచానికి దిక్సూచి తెలంగాణ' అని పోస్టులో పేర్కొన్నారు. భారత్ సమ్మిట్ వీడియోను దానికి ట్యాగ్ చేశారు. కాగా, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతాదయాకర్‌రెడ్డి, కమిషన్ సభ్యులు సీఎంను జూబ్లీహిల్స్‌లోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కమిషన్ చైర్‌పర్సన్‌గా, సభ్యులుగా బాధ్యతలు తీసుకున్న వారికి సీఎంతో పాటు అక్కడే ఉన్న మంత్రి సీతక్క శుభాకాంక్షలు తెలిపారు.

# పహల్గాం ఉగ్ర దాడితో దేశ ప్రజలరక్తం మరుగుతోంది

- బాధిత కుటుంబాలకు న్యాయం చేసే పూచీ నాది
- ఉగ్రవాదులకు, కుట్రదారులకు అత్యంత కఠిన శిక్ష
- కశ్మీర్‌లో శాంతియుత వాతావరణాన్ని చూసి శత్రువులు తట్టుకోలేకపోతున్నారు.. అందుకే ఇంత కుట్ర: మోదీ
- యుద్ధానికి సిద్ధంగా ఉన్నామంటూ 'ఎక్స్'లో నేవీ పోస్ట్
- అరేబియా సంద్రంలో నౌకా విధ్వంసక క్షిపణి పరీక్షలు



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** పహల్గాం ఉగ్రదాడి చిత్రాలు చూసి దేశంలోని ప్రతి పౌరుడి రక్తం మరుగుతోందన్న విషయం తనకు అర్థమవుతోందని.. బాధిత కుటుంబాలకు తగిన న్యాయం జరుగుతుందని ప్రధాని నరేంద్రమోదీ అన్నారు. వారికి న్యాయం చేసే పూచీ తనదని.. పర్యాటకులపై దాడికి పాల్పడ్డవారికి, దాడి వెనుక సూత్రధారులకు అత్యంత కఠిన శిక్ష విధిస్తామని మరోసారి హామీ ఇచ్చారు. 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో ఈ అంశాన్ని ప్రధానంగా ప్రస్తావించి విచారాన్ని వ్యక్తం చేసిన ప్రధాని.. దేశ ప్రజలందరి హృదయాలనూ ఉగ్రదాడి తీవ్రంగా బాధించిందని చెప్పారు. ఈ దాడిలో తమవారిని కోల్పోయిన బాధితుల ఆవేదనను.. రాష్ట్రాలకు, భాషలకు అతీతంగా దేశంలోని ప్రతి ఒక్కరూ అనుభవిస్తున్నారని, ఈ క్రూర దాడిని ముక్తకంఠంతో నిరసిస్తున్నారని వ్యాఖ్యానించారు. "జమ్మూకశ్మీర్‌లో మళ్లీ శాంతియుత వాతావరణం నెలకొంటోంది. పాఠశాలలు, కళాశాలలు తెరుచుకుంటున్నాయి. మునుపెన్నడూ లేని విధంగా నిర్మాణ పనులు ఊపందుకుంటున్నాయి. ప్రజాస్వామ్యం బలోపేతమై, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతోంది. ప్రజల ఆదాయం పెరుగుతోంది. యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నాయి. దేశ శత్రువులు, కశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చట్లేదు. వారి దీన్ని చూసి ఓర్వలేకపోతున్నారు. ఉగ్రవాదులు, వారి వెనుక ఉండే సూత్రధారులు కశ్మీర్ మరోసారి నాశనం కావాలనుకుంటున్నారు. అందుకే ఇంత పెద్ద కుట్రకు తెగబడ్డారు." అని ప్రధాని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషించేవారి పిరికితనానికి ఈ దాడి నిదర్శనమని వ్యాఖ్యానించారు. "ఉగ్రవాదంపై మనం జరుపుతున్న పోరులో.. దేశ ప్రజల ఐకమత్యం, 140 కోట్ల మంది భారతీయుల సంఘీభావమే మనకున్న అతి పెద్ద బలం, ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఈ ఐక్యతే ఆధారం" అని మోదీ పేర్కొన్నారు. ఈ సమయంలో ఒక దేశంగా మనందరం బలమైన సంకల్పశక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ ఉగ్రదాడి తర్వాత.. దేశప్రజలందరూ ముక్తకంఠంతో మాట్లాడడాన్ని ప్రపంచమంతా ఆసక్తిగా గమనిస్తోందని చెప్పారు. వివిధ దేశాల నేతలు తనకు ఫోన్ చేసి మాట్లాడారని, లేఖలు రాశారని, సందేశాలు పంపారని.. అందరూ ఈ నీచమైన దాడాని తీవ్రంగా ఖండించారని, బాధితుల కుటుంబాలకు సానుభూతి తెలిపారని మోదీ వెల్లడించారు.

# సీఎస్‌గా రామకృష్ణారావు

ఈ ఏడాది ఆగస్టు వరకు పదవీ కాలం..
అనుభవం, సీనియారిటీకి పెద్దపీట



**హైదరాబాద్, ఏప్రిల్ 27:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా కె.రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఏడాది ఆగస్టు వరకు 4 నెలల పాటు ఆయన సీఎస్ పదవిలో కొనసాగనున్నారు. ప్రస్తుత సీఎస్ శాంతికుమారి ఈ నెలాఖరున పదవీ విరమణ పొందనున్నారు. 1989 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి శాంతికుమారికి ఈ నెల 7 నాటికే 60 ఏళ్లు పూర్తయ్యాయి. అఖిల భారత సర్వీసు అధికారుల పదవీ విరమణ వయసు 60 ఏళ్లు. అయితే రాజ్యాంగబద్ధమైన పదవులు మినహా అఖిల భారత సర్వీసులు, ఇతర ఉద్యోగుల జన్మదినాలు నెల మధ్యలో ఉంటే.. నెలాఖరున రిటైర్ అవుతుంటారు. ఈ క్రమంలో శాంతికుమారి కూడా ఈ నెల 30న పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజు రామకృష్ణారావు సీఎసగా బాధ్యతలు స్వీకరిస్తారు. శాంతికుమారి బీఆర్ఎస్ హయాంలో సీఎసగా నియమితులయ్యారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా సీఎసగా ఆమెనే కొనసాగించారు. 1991 బ్యాచ్‌కు చెందిన రామకృష్ణారావు ప్రస్తుతం ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతు న్నారు. 1990 బ్యాచ్‌లో శశాంక్ గోయల్, 1991 బ్యాచ్‌లో రామకృష్ణారావు, జయశ్‌రంజన్, సంజాయ్ జాజు ఉన్నారు. రాష్ట్ర కేడర్‌లో శశాంక్ గోయల్ సీనియర్ అయినప్పటికీ ఆయన్ను మొదటి నుంచీ అప్రాధాన్య పోస్టుల్లోనే కొనసాగిస్తున్నారు.

# పట్టుబట్టి పహల్గామ్‌లో పెళ్లి రోజు జరుపుకున్న జంట



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 27**

పహల్గామ్‌లో పర్యాటకుల రాక కొనసాగింపు ఇటీవలి ఉగ్రదాడి.. టూరిజంపై చూపని ప్రభావం పహల్గామ్‌లో వివాహ వార్షికోత్సవ వేడుక జరుపుకున్న సుశాంత్, ప్రీతి ఇటీవలి ఉగ్రదాడి జరిగిన కొద్ది రోజులకే సందర్శన పహల్గామ్‌లో సాధారణ స్థితి నెలకొందని సందేశం జమ్ము కశ్మీర్‌లోని ప్రఖ్యాత పర్యాటక కేంద్రం పహల్గామ్ వద్ద ఉగ్రదాడిలో 26 మంది మరణించి తీవ్ర విషాదం నెలకొన్నప్పటికీ, మహారాష్ట్రకు చెందిన ఓ జంట పట్టుబట్టి అదే ప్రాంతంలో తమ వివాహ వార్షికోత్సవాన్ని జరుపుకుంది. సుశాంత్, ప్రీతి అనే ఈ దంపతులు భయాన్ని వీడి పహల్గామ్‌ను సందర్శించి, ఇక్కడ సాధారణ పరిస్థితులు నెలకొన్నాయనే సందేశాన్ని చాటారు. కొద్ది రోజుల క్రితం జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో పర్యాటకులు కొంత ఆందోళనలో ఉన్నప్పటికీ, సుశాంత్, ప్రీతి మాత్రం తమ వార్షికోత్సవ వేడుకకు పహల్గామ్‌నే ఎంచుకున్నారు. ఇక్కడి పరిస్థితులు సాధారణ స్థితికి వస్తున్నాయని, ఎలాంటి భయాందోళనలు అవసరం లేదని దేశ ప్రజలకు తెలియజేయడమే తమ ముఖ్య ఉద్దేశ్యమని వారు వెల్లడించారు. "పహల్గామ్‌లో జీవితం సాధారణంగానే సాగుతోంది. ప్రజలు ఎంతో ఆప్యాయంగా ఉన్నారు. ఈ సందేశాన్ని అందరికీ చేరవేయాలనే మేము ఇక్కడికి వచ్చాం," అని వారు పేర్కొన్నారు. కశ్మీర్ లోయలోని అపురూపమైన ప్రకృతి సౌందర్యాన్ని, స్థానిక ప్రజల స్నేహపూర్వక ఆతిథ్యాన్ని దేశ ప్రజలందరూ వచ్చి స్వయంగా అనుభవించాలని సుశాంత్, ప్రీతి పిలుపునిచ్చారు. ఉగ్రవాద ఘటనల వల్ల భయపడకుండా, ధైర్యంగా కశ్మీర్‌ను సందర్శించి, ఇక్కడి పర్యాటక రంగానికి చేయూతనివ్వాలని వారు కోరారు. జమ్మూ కాశ్మీర్‌లో చోటుచేసుకున్న ఉగ్రదాడి సంఘటన గురించి తెలిసినప్పటికీ, పర్యాటకులు పహల్గామ్ అందాలను ఆస్వాదించేందుకు వస్తూనే ఉన్నారు. ఈ క్రమంలో, కాన్పూర్‌కు చెందిన సంజయ్ అనే పర్యాటకుడు తన అనుభవాన్ని పంచుకున్నారు.

"మేము 22వ తేదీన కాన్పూర్ నుంచి పహల్గామ్ వెళ్లేందుకు బయలుదేరాం. అదే రోజు జరిగిన సంఘటన (ఉగ్రదాడి) గురించి తెలిసి మేం తీవ్రంగా ప్రభావితమయ్యాం, ఏం చేయాలో పాలుపోలేదు. కానీ, మా ప్రభుత్వంపై మాకు పూర్తి నమ్మకం ఉంది" అని ఆయన తెలిపారు. జరిగిన సంఘటన అత్యంత దురదృష్టకరమని పేర్కొంటూనే, ప్రభుత్వం దీనిపై సరైన రీతిలో స్పందిస్తుందన్న విశ్వాసాన్ని సంజయ్ వ్యక్తం చేశారు. "జరిగింది చాలా తప్పు. అయితే, దీనికి మా ప్రభుత్వం తగిన విధంగా బదులిస్తుందని మేము నమ్ముతున్నాం" అని ఆయన అన్నారు. ఈ నమ్మకంతోనే తాము తమ పర్యటనను కొనసాగించాలని నిర్ణయించుకున్నట్లు సంజయ్ వివరించారు.

# గులాబీమయమైన వరంగల్ జిల్లా



తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 27

వరంగల్ జిల్లాలోని ఎల్కతుర్తి గ్రామం ఈరోజు గులాబీ వాతావరణంలో నిండిపోయింది. వరంగల్ రజతోత్సవ సభలో సోఫియా హసీబ్ సిదికీ తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభను పురస్కరించుకుని భారీ ఏర్పాట్లు చేపట్టారు. ఈ సభలో బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొననున్నారు. సభ కోసం మొత్తం 1213 ఎకరాల్లో ఏర్పాట్లు చేపట్టగా, ఇందులో 159 ఎకరాల్లో సభాప్రాంగణాన్ని, 1000 ఎకరాలకు పైగా పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. బిఆర్ఎస్ కటౌట్లు, ఫ్లెక్సీలు, జెండాలతో వరంగల్ నగరం నుండి ఎల్కతుర్తి వరకు గులాబీమయం అయింది.సభ వేదిక 500 మంది కూర్చునేలా బాహుబలి స్థాయిలో రూపొందించగా, విద్యుత్ అంతరాయం రాకుండా 200 భారీ జనరేటర్లు సిద్ధం చేశారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని 10 లక్షల మజ్జిగ ప్యాకెట్లతో పాటు 10 లక్షల వాటర్ బాటిళ్లు సభకు హాజరయ్యే వారికి అందించనున్నారు. ఇప్పటికే నిన్నటినుంచే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ఆటో ర్యాలీలు, ఎడ్లబండ్ల ర్యాలీల రూపంలో ప్రజలు భారీగా ఎల్కతుర్తికి తరలివచ్చారు. బీఆర్ఎస్ సభ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. కరీంనగర్ నుంచి హనుమకొండ వైపు వచ్చే వాహనాలు పరకాల క్రాస్ రోడ్, కమలాపూర్ మీదుగా ఓఆర్ఆర్ రూట్ ఉపయో గించాలి. అలాగే హనుమకొండ నుంచి కరీంనగర్ వైపు వెళ్లే వాహనాలు ముచ్చర్ల క్రాస్ నూతన ఓఆర్ఆర్ రోడ్, కమలాపూర్, పరకాల క్రాస్ రోడ్ రూట్లను అనుసరించాలి. సిద్దిపేట నుంచి హనుమ కొండకు వచ్చే వాహనాలు జనగామ, తరిగొప్పుల మీదుగా రూట్ తీసుకో వాలని పోలీసులు సూచించారు. సూచించిన మార్గాల్లో ప్రయాణించి ట్రాఫిక్ అంతరాయం కలగకుండా సహకరించా లని ట్రాఫిక్ అధికారులు విజ్ఞప్తి చేశారు. సభకు హాజరయ్యే వేలాది మందిని దృష్టిలో ఉంచు కుని పోలీసులు భారీగా బందోబస్తు ఏర్పాటు చేశారు. మొత్తం 1100 మంది పైగా సిబ్బంది భద్రత కోసం విధులు నిర్వర్తించను న్నారు. వీరిలో ఇద్దరు డీసీపీలు, ఇద్దరు అదనపు డీసీపీలు, 8 మంది ఏసీపీలు, 28 మంది సీఐలు, 66 మంది ఎస్సైలు, 137 మంది ఏఎస్సైలు, 711 మంది కానిస్టేబుళ్లు భాగమయ్యారు. పూర్తి భద్రత చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల సౌకర్యం కోసం పోలీసు ఉన్నతాధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టారు. సభ విజయవంతం చేయడానికి అధికారులు అన్ని ఏర్పాట్లను సిద్ధం చేశారు.

# కాంగ్రెస్‌కు ఏం రోగమొచ్చింది..

## రజతోత్సవ సభలో కేసీఆర్



**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 27** బిఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ కు ఏం రోగమొచ్చింది.. ప్రభుత్వ పాలన తీరుపై కేసీఆర్ నిప్పులు బీఆర్ఎస్ పదేండ్ల పాటు దగదగలాడిన తెలంగాణ ఇప్పుడు అంధకారంలోకి కూరుకుపోయిందని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. యావత్ భారతదేశం ఆశ్చర్యపోయేలా తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించుకున్నామని కానీ ఇప్పుడు అసమర్థ నిర్ణయాలు, బీఆర్ఎస్ పదేండ్ల పాటు దగదగలాడిన తెలంగాణ ఇప్పుడు అంధకారంలోకి కూరుకుపోయిందని బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు అన్నారు. యావత్ భారతదేశంఆశ్చర్యపోయేలా తెలంగాణ రాష్ట్రాన్ని నిర్మించుకున్నామని కానీ ఇప్పుడు అసమర్థ నిర్ణయాలు, తెలివితక్కువ పాలనతో రాష్ట్రాన్ని అధోగతిపాలు చేస్తున్నారని కేసీఆర్ విమర్శించారు. వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభలో కేసీఆర్ ప్రసంగించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆనాటి కాంగ్రెస్, టీడీపీలో ఉన్న నాయకులు పదవుల కోసం పెదవులు మూశారు తప్ప ఎప్పుడూ కూడా కొట్లాడలేదు. గులాబీ జెండా ఎగిరే వరకు కనీసం తెలంగాణ సోయిని కూడా ప్రదర్శించలేకపోయారు. తెలంగాణ కోసం అవసరమైన ప్రతి సందర్భంలో పదవులు త్యాగం చేసినవారు బీఆర్ఎస్ బిడ్డలు అని గర్వంగా చెబుతున్నా. కానీ, పదవుల కోసం తెలంగాణను ఆగం చేసినవారు ఆనాడు ఉన్న కాంగ్రెస్ నాయకులు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉండి.. ఎంత ఘోరమంటే.. హైదరాబాద్ నడిబొడ్డున ఉండే మన శాసనసభలో తెలంగాణ పదాన్నే నిషేధించాడు. తెలంగాణ అనవద్దని స్పీకర్ ద్వారా రూలింగ్ ఇప్పించాడు. ఇదే జిల్లాకు చెందిన ప్రయణ్ భాస్కర్ ఆ రోజు ఎమ్మెల్యే శాసనసభలో తెలంగాణ అంటే.. అది నేరమైనట్లుగా పరిగణించి తెలంగాణ పదాన్నే నిషేధించే ప్రయత్నించారు. మీ అందరికీ చరిత్ర తెలుసని కేసీఆర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పుట్టింది టీఆర్ఎస్ పార్టీ. పదవీ త్యాగాలతోనే మన తెలంగాణ ప్రస్థానం ప్రారంభమైంది. అది ఫలించి సొంత రాష్ట్ర కల కూడా నెరవేరింది. చీకట్లను పారదోలడానిక ప్రజల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడానికి ఒక మాట చెప్పాను. ఉద్యమం నుంచి వెనక్కి మళ్లితే, ఉద్యమ జెండానుప్రారంభించాను. ఆ తనదనంతరం జరిగిన పంచాయతీ ఎన్నికల్లో, సిద్ధిపేట ఉప ఎన్నికల్లో ప్రజలు ప్రాణం పోసి ఊపిరిలూదితే అద్భుతంగా ఉద్యమం పురోగమించింది. 60 ఏండ్ల సమైక్య పాలనలో ఎంతో వేదన, హింస, అణిచివేత చూశాం.. అందరికీ బాగా తెలుసు. గోదావరి, కృష్ణా నీళ్లు దక్కకకుండా తరలిపోతే తల్లి చనుబాలకు నోచని పిల్లలాగా తెలంగాణ బిడ్డలు రోదించారు. కురువు, కాటకాలకు గురయ్యారు. పాములు, తేళ్లు కుట్టి అనాథాల్లాగా చనిపోయారు అని కేసీఆర్ తెలిపారు.



**జనసంద్రంగా మారిన ఎల్కతుర్తి**

బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభా ప్రాంగణం.. జనసంద్రమైంది. నలు దిక్కులా ఎటుచూసినా జనమే కనిపించారు. ఇసుకేస్తే రాలనంతగా జనం తరలివచ్చారు. సభా ప్రాంగణమంతా చీమల దండులా తలపించింది.. సభా ప్రాంగణానికి దాదాపు నాలుగైదు కిలోమీటర్ల వరకు జనం బారులు తీరారు. ఇక సభా ప్రాంగణంలో కళాకారుల ఆటపాటలకు జనం ఉరకలేస్తూ.. ఉత్సాహంతో డ్యాన్సు చేసి అక్కడికి వచ్చినవారిని ఉర్రూతలూగించారు. తెలంగాణ పాటలతో గులాబీ సైనికులు, ప్రజలు ఊగిపోయారు.. గులాబీ జెండాలను రెపరెపలాడిస్తూ.. బీఆర్ఎస్ పార్టీకి మద్దతు తెలుపుతున్నారు.మరోవైపు ఎల్కతుర్తికి నలువైపులా.. కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. జనాలు తమ వాహనాలను దిగి నడకదారిన ఎల్కతుర్తికి తరలివచ్చారు. కేసీఆర్ ఎల్కతుర్తి సభా ప్రాంగణానికి చేరుకోగానే.. జై కేసీఆర్, జై తెలంగాణ నినాదాలతో సభా ప్రాంగణం దద్దరిల్లిపోయింది.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన జంగిటి విద్యానాథ్!



**బచ్చన్నపేట ఏప్రిల్ 27 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో ఈరోజు పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా, ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు సామాజిక వేత్త జంగిటి విద్యానాథ్ దృష్టికి తీసుకెళ్లగానే స్పందించిన అయన పంపించిన 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని..స్థానిక కాంగ్రెస్ నాయకులు మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పి అంత్యక్రియలకు నిమిత్తంలి5000లి ఐదు వేల రూపాయలు అందించారు.ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ వేముల వెంకట్ గౌడ్, కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు గుత్తి సిద్దిరాములు, పిట్టల ఇస్తారీ, పిట్టల బిక్షపతి, కూరాం భాస్కర్,కూరాం కనకయ్య,కొంక కనకరాజు,యాట మహేందర్ కొప్పురపు రమేష్ రెడ్డి,పసుల రాంబాబు, తేలు భైరయ్య, పసుల వీరయ్య, పసుల పర్శరాములు,తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్



**బచ్చన్నపేట ఏప్రిల్ 27 తొలి సమయం న్యూస్**

బచ్చన్నపేట మండలం కొన్నే గ్రామంలో ఈరోజు పిట్టల నర్సమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి మనో ధైర్యం చెప్పి అంత్యక్రియలకు గాను 5000 ఐదు వేల రూపాయలు ఆర్థిక సాయం అందించిన కోడూరు శివకుమార్ గౌడ్ ఈ కార్యక్రమంలో మల్గ సిద్ధిరాములు యాట రామచంద్రయ్య కురా కనకయ్య తేలు శ్రీనివాస్ ఇటికాల అభినయ్ పసుల రమేష్ పసుల కనకయ్య పరశురాములు సతీష్ తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ టౌన్ సిఐ పెండ్యాల దేవేందర్‌కు రివార్డు



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 27**

వరంగల్ టాస్క్ ఫోర్స్ విభాగంలో విధులు నిర్వహించిన సీఐ పెండ్యాల దేవేందర్ కు మాదకద్రవ్యాలు నిర్మూలన లో భాగంగా తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీదుగా రివార్డు అందుకున్నారు ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలు నిర్మూలనలో భాగంగా నాకు అవార్డు రావడం అవార్డుని తెలంగాణ రాష్ట్ర డిజిపి చేతుల మీద నుంచి అందుకోవటం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు.అలాగే యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా గంజాయి మత్తు పదార్థాలకు దూరంగా ఉండి వారి భవిష్యత్తుకు బాటలు వేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తల్లిదండ్రులు మీ మీద పెట్టుకున్న ఆశలను వమ్ము చేయకుండా భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఈ సందర్భంగా సిఐ పెండ్యాల దేవేందర్ యువతకు సందేశం ఇచ్చారు. సిఐపెండ్యాల దేవేందర్ మాదకద్రవ్యాల నిర్మూలన రివార్డు అందుకున్నందుకు పలువురు ఉన్నత అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

## రజతోత్సవ వేడుకకు బయలుదేరిన గులాబీ దళం

**తొలి సమయం దంతాలపల్లి ఏప్రిల్ 27**




దంతాలపల్లి మండలం అన్ని గ్రామాలలో బారాస పార్టీ అధ్యక్షులు జెండా ఆవిష్కరణ చేసి గులాబీ దళం పెద్ద ఎత్తున వెళ్లడం జరిగినది. మండల పార్టీ అధ్యక్షుడు వేణు మాట్లాడుతూ అందరం జాగ్రత్తగా వెళ్లి రావాలని తెలియజేశారు. కుమ్మరి కుంట్ల గ్రామం నుండి తండా రాములు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున బయలుదేరారు. వీరి వెంట దుబ్బాకుల వెంకన్న చిల్ల రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేపేద్దాం

**న్యూఢిల్లీ :** బాల్య వివాహాలు పాతకాలం నాటి మాట. కానీ ఆ అనాచారం నేటికీ కొనసాగుతోంది. స్త్రీ శక్తి ఏమిటో ప్రపంచానికి తెలిసిన ఈ రోజుల్లోనూ బాల్య వివాహాలు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి ఐదుగురు మహిళల్లో ఒకరికి 18 ఏళ్ల లోపే వివాహం జరుగుతున్నట్లు 'ది లాన్సెట్ జర్నల్' వెల్లడించింది. అంతేకాదు కోవిడ్ తర్వాత ప్రపంచవ్యాప్తంగా చదువులు చతికిల బడ్డాయి. పేదరికం పెరిగిపోయింది. ఫలితంగా వచ్చే దశాబ్ద కాలంలో కోటి మంది బాలికలువివాహ చట్రంలో ఇరుక్కుపోనున్నారు. ఏటా 1.2 కోట్ల మంది బాల్యంలోనే వివాహ వ్యవస్థలోకి నెట్టబడతా రని లాన్సెట్ చెబుతోంది. బాల్య వివాహాలు ఆడపిల్లల ఆరోగ్యానికి, జీవితానికి ముప్పు. లేత శరీరా లు.. తెలియని వయసు, పరిపక్వతలేని మనసు, అమ్మపై ఆధారపడే వయస్సులో అమ్మగా మార డం ఆ చిన్నారి ఎదుగుదలకు ఆటంకం. ‡ాల్య వివాహాలు నిరోధించడానికి రాజారామ్ మోహన్‌రారు, కందుకూరి వీరేశలింగం వంటివారు కృషి చేసినా ఈ మూఢాచారం నేటికీ కొనసాగటం దురదృష్ట కరం. తల్లి గర్భం నుంచే సమాజంతో నిత్యం పోరాటం చేయాల్సిన పరిస్థితి బాలికలది. సాధ్య మైనంత త్వరగా ఆడపిల్లకు పెళ్లి చేసి వదిలించుకోవాలన్న పురుషాధిక్య భావజాలం ఆడపిల్ల అందమైన కలలను, భవితను, జీవితాన్ని చిదిమేస్తోంది. చదువు, ఆటపాటలతో ఎదగాల్సిన బాలి కలు చిన్న వయసులో పెళ్లి వల్ల శారీరకంగా, మానసికంగా బలహీనులవుతారు. శారీరక, మాన సిక పరిపక్వత లేని వయసులో గర్భం ధరించడం వల్ల మాతాశిశు మరణాలు పెరుగుతు న్నాయి. ముఖ్యంగా బాల్య వివాహాల వల్ల చిన్నతనం నుంచే వారి హక్కులు ఉల్లంఘించబడుతూ, ఆర్థిక పరాధీనతను పెంచుతున్నాయి. 'బాల్య వివాహాలు బానిసత్వం యొక్క ఒక రూపం. దానిని రద్దు చేయాలి' అన్నారు నెల్సన్ మండేలా. బాల్య వివాహాలు సామాజిక దురాచారం. వీటిని అరికట్టడం వలన మాతా శిశు మరణాల సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. దేశవ్యాప్తంగా బాల్య వివాహాలు అత్యధికంగా జరుగుతున్న ఏడు రాష్టాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి. దేశంలో దాదాపు 300 జిల్లాల్లో జాతీయ సగటుతో పోలిస్తే బాల్య వివాహాల రేటు ఎక్కువగా వుందని తాజాగా ప్రభుత్వ నివేదికలు వెల్లడిస్తున్నాయి. భారత దేశంలో మొట్టమొదటిగా 1929లో బాల్య వివాహాలు నిషేధించబడ్డాయి. ఆ తర్వాత క్రమంగా పరిస్థితి మరింత మెరుగుపడుతూ వచ్చింది. అయినా నేటికీ బాల్య వివాహాలు జరుగుతూనే వున్నాయి. 8 ఏళ్లలోపు బాలికలు, 21 ఏళ్ల లోపు బాలురకు వివాహాలు చేస్తే, తల్లిదం డ్రులతోపాటు వివాహం చేసిన వారికి కూడా రెండేళ్లపాటు జైలుశిక్ష విధిస్తారని చట్టం చెబుతోంది. బాలలకు చట్టంలో సమానత్వం వుందని, సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా చైతన్యం రావాలని తాజాగా కేంద్ర ప్రభుత్వం 'బాల్ వివాహ్ ముక్త్ భారత్' కార్యక్రమం చేపట్టింది. 2030 నాటికి బాల్య వివాహ రహిత భారతదేశమే లక్ష్యంగా ముందుకెళ్లాలని ప్రభుత్వం చెబుతోంది. మరోవైపున దేశవ్యాప్తంగా బాల్యవివాహాలు నిరాఘాటంగా జరుగుతున్నాయి.మనిషి కథ ఆరంభమైన చోటనే అంతం కాకూడదు, అది సంతాపంగా మారకూడదు. ఆడపిల్ల చదువు ఇంటికి వెలుగు. బాల్య వివాహ వ్యవస్థను రూపుమాపేది, వారి జీవితాన్ని వెలుగు దివ్వెగా మార్చేది, పురుషాధిక్యతను ప్రశ్నించేది చదువు మాత్రమే. ఇది నిషిద్ధ స్వప్నం కాదు. ఈ పురుషాధిపత్య సంకెళ్లను ఛేదించి, తమ పూర్తి సామర్థ్యాన్ని చేరుకునే సాధికారయత్నం. ఇతిహాసపు చీకటి కోణాన్ని చెరిపేసి ఆడబిడ్డను బతకనివ్వాలి.. ఎదగనివ్వాలి..చదవనివ్వాలి? ఎగరనివ్వాలి.

# ట్రంపరితనంతో...లాభమెంత..నష్టమెంత?


**న్యూఢిల్లీ :** ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు కొందరికి నచ్చకపోవచ్చు...కానీ అమెరికన్లకు మాత్రం నచ్చి తీరుతుంది. అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం బాగా ప్రాచుర్యం పొందింది. ఏ పాలకుడైనా తమ దేశ ప్రయోజనా లను మాత్రమే చూస్తారు. అందుకు అనుగుణంగానే నిర్ణయాలు తీసుకుంటారు. ట్రంప్ కూడా ఇప్పుడు అదేవిధమైన విధానాలతో ముందుకు సాగుతున్నారు. కాకపోతే అమెరికాపై చాలామింది ఆధారపడి బతుకుతున్నందున వారికి ఇవి నచ్చకపోవచ్చు. ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ పిల్లలను కని, వారిని అమెరికా పౌరులు చేస్తామంటే ఎవ్వరికైనా మండుతుంది. ట్రంప్‌కు అక్కడే మండింది. అందుకే జన్మతః పౌరసత్వాన్ని రద్దు చేశారు. ఉద్యోగాలు కూడా స్థానికులకే ఇవ్వాలన్నది ఆయన మొదటినుంచి పట్టుబడుతున్న వ్యవహారమే. హెచ్-1 వీసాల విషయంలోనూ ముఖ్యంగా భారతీయుల్లో ఆందోళన నెలకొంది. మాకు దక్కాల్సిన ఉద్యోగాలను ఎగరేసుకుని పోతున్నారని అమెరికన్లు ఎప్పటి నుంచే గగ్గోలు పెడుతున్నారు. ఇవన్నీ కూడా ట్రంపం ఎన్నికల ప్రచారంలో బాగా ప్రాచుర్యం పొందినవే. అమెరికాకు అనుగుణంగా ట్రంప నిర్ణయాలు తీసుకుంటున్నారు. వీటిని తప్పుపట్టాల్సిన అవసరం లేదు. ఎందుకంటే ఇవి మనకు అనుకూలంగా లేవు కనక మనం బధపడుతున్నారు.

అమెరికా ఫస్ట్ అన్న ఆయన నినాదం మేరకు నిర్ణయాలు ఉంటాయని తెలియచేస్తున్నారు. అలా అమెరికా 47వ అధ్యక్షుడిగా ప్రమాణస్వీకారం చేసీ చేయగానే ట్రంప్ తను గతంలో ప్రకటించిన మేరకు నిర్ణయాలు తీసుకోవడం మొదలుపెట్టారు. అందులో ఒకటి- పారిస్ ఒప్పందం నుంచి మళ్లీ బయటకు రావడం. పర్యావరణ పరిరక్షణ కోసం పాటుపడతానంటూ తొలిరోజు ప్రసంగంలో దేశ ప్రజలకు హామీ ఇచ్చిన ట్రంప్.. భూతాపానికి ముకుతాడు వేసేందుకు 190కి పైగా దేశాలు ఒక్కతాటిపైకి వచ్చి కుదుర్చుకున్న ఒడంబడికనుంచి వైదొలగడంమిగతా ప్రపంచ దేశాలకు నచ్చలేదు. అందుకే అమెరికాకు తొలిసారి అధ్యక్షుడయ్యాక ట్రంప్ ఈ ఒప్పందంనుంచి వైదొలగడంతో ప్రపంచ దేశాలన్నీ ఆందోళన వెలిబుచ్చాయి. దూకుడుతనానికీ, దుందుడుకు స్వభావానికి డొనాల్డ్ ట్రంప్ పెట్టింది పేరు. అలా ఉండటమే తనకు రెండోసారి అధ్యక్ష పదవిని కట్టబెట్టిందని ఆయన ప్రగాఢంగా విశ్వసిస్తారు. కీలకమైన పారిస్ ఒప్పందం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకున్న బైడెన్, తాను అధికారంలోకి వచ్చాక 2021లో మళ్లీ ఒప్పందంలో అమెరికాను చేర్చారు. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్లు అని నిర్ద్వంద్వంగా, నిస్సంకోచంగా వాదించే ట్రంప్ మళ్లీ అధ్యక్షుడు కాగానే ఈ ఒప్పందాన్ని కాలరాచేందుకు ఉద్యుక్తుడయ్యారు. అంతేకాదు, కొవిడ్ వ్యాప్తి సమయంలో బాధ్యతారహితంగా ప్రవర్తించిందనే ఆగ్రహంతో ప్రపంచ ఆరోగ్య సంస్థనుంచి కూడా వైదొలగుతూ ఆయన నిర్ణయం తీసుకోవడం జరిగింది. దీనివల్ల అమెరికాకు వచ్చే లాభం ఎంతన్నది ఆయన చేస్తున్న వాదనగా ఉంది.కృత్రిమ మేధ విస్తరిస్తే మనవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనలను దృష్టిలో ఉంచుకుని, బైడెన్ ప్రభుత్వం దీని విస్తరణపై విధించిన ఆంక్షలను తాజాగా ట్రంప్ తొలగించారు. కీలకమైన అంశాలపై లోతైన అధ్యయనం, విస్తృతమైన చర్చలు.. ఏవీ లేకుండా వచ్చీరాగానే కార్యనిర్వాహక ఆదేశాలు జారీ చేయడం ఆయన తొందరపాటుకు నిదర్శనమనే చెప్పాలి. పదవిలోకి రాకముందే హమాస్-ఇజ్రాయెల్ యుద్ధానికి ముగింపు పలికారనే ఘనతను ట్రంప్ దక్కించుకున్నారు. ఆయన హెచ్చరికలవల్లే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ దిగి వచ్చారని విశ్వసించేవారు ఎంతోమంది ఉన్నారు. రష్యా -ఉక్రెయిన్ యుద్ధానికి కూడా ట్రంప్ చరమాంకం పలుకుతారని ఆయన అనుయాయులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఒకవైపు యుద్ధ విరమణకు కృషి చేస్తూ, మరోవైపు గ్రీన్‌లాండ్‌నూ, పనామా కాలువనూ స్వాధీనం చేసుకుంటామంటూ తొలిరోజే రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన ట్రంప్ మనస్తత్వాన్ని ఎలా అర్థం చేసుకోవాలి అనేది ఇక్కడ ప్రశ్న. తొలిసారి మాదిరిగానే ఈసారి కూడా ట్రంప్ ప్రసంగం దూకుడుగా, తన మద్దతుదారులు, దేశప్రజలలో ఉత్సాహం నింపేదిగా సాగింది. 'అమెరికాకు స్వర్ణయుగం మొదలైంది. మునుపెన్నడూ లేనంత దృఢమైన, పటిష్ఠమైన, అసాధారణమైన దేశంగా అమెరికాను తీర్చిదిద్దుతా'నంటూ ఆయన అభిమానుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. మొదటిసారికంటే ఈ తడవ మరింత శక్తిమంతమైన నేతగా ట్రంప్ నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. ప్రతినిధుల సభలోనూ, సెనేట్‌లోనూ మెజారిటీ బలం రిపబ్లికన్ పార్టీదే కావడం ఇందుకు కారణం. భారత్,అమెరికా ద్వైపాక్షిక సంబంధాల విషయానికొస్తే మోడీ- జో బైడెన్ హయాంలో ఇరుదేశాల మధ్య బంధం మున్నెన్నడూ లేనంతగా బలోపేతమైందనేది జగద్విదితం. శత్రువుకు శత్రువు మనకు మిత్రుడన్న నానుడిని నిజం చేస్తూ ఇరు దేశాలకూ పక్కలో బ్లలెంలా మారిన చైనా.. ఈ రెండు దేశాల మధ్య స్నేహసంబంధాలు బలపడటానికి కారణమైంది. అమెరికా ఉత్పత్తులపై భారత్ భారీ సుంకాలు విధిస్తోందని అంటూ ఇప్పటికే పలు సందర్భాల్లో ఆగ్రహం వ్యక్తం చేసిన ట్రంప్, భారత్ ఉత్పత్తులపైనా అదే విధంగా సుంకాలు విధించే అవకాశం ఉండవచ్చు. అంతమాత్రానికే, ఇరు దేశాల మధ్య సంబంధాలు బలహీన పడతాయని భావించరాదు. ట్రంప్ విదేశాంగ విధానంలో కొంత గందరగోళం ఉంటుందన్నది విస్పష్టం. అమెరికాకు ప్రత్యామ్నాయ ఆర్థిక శక్తిగా ఎదిగుతున్న చైనా మెడలు వంచడం అనుకున్నంత సులభమేమీ కాదు. ఏదేమైనా ఎవరి విధానాలు వారివి. వారికి అనుగుణంగానే ఇతర దేశాలు నడుచుకోవాలి. అవి మనకు ఉపయోగమా కాదా అన్నది ముఖ్యం కాదు. అక్కడి చట్టాలు, పరిస్థితులకు అనుగుణంగా మనం నడుచుకోగలమా లేదా అన్నదే ముఖ్యం.

# ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు

**- ఇంటర్నెట్‌కు అనుసంధానిస్తున్నట్లు అనుమానం - ఇజ్రాయిల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ వెల్లడి**

**న్యూఢిల్లీ:** చైనాకు చెందిన ఏఐ స్టార్టప్ డీప్‌సీక్ దూకుడు కొనసాగుతోంది. చాట్‌జిపిటి ని మించి దూకుడు కనిపిస్తోంది. దీంతో ప్రపంచం షేక్ అవుతోంది. చైనా టెక్నాలజీకి ప్రపంచ టెక్కీలంతా ఆశ్చర్యపోతున్నారు. అభినందిస్తున్నారు. ఈ క్రమంలో ఆర్1 మోడల్ విడుదలతో మొత్తం ఇండస్ట్రీనే షేక్ చేస్తోంది. ఈనేపథ్యంలోనే ఆ సంస్థకు సంబంధించిన కీలక విషయాలను ఇజ్రాయెల్ కు చెందిన సైబర్ సెక్యూరిటీ సంస్థ విజ్ పేర్కొంది. డీప్‌సీక్ చాలా సున్నితమైన డేటాను ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరుస్తున్నట్లు గుర్తించామని విజ్ తెలిపింది. 'దాదాపు ఒక మిలియన్‌కు పైగా లైన్ల డేటాను డీప్‌సీక్ సురక్షితంగా స్టోర్ చేయకపోవడంతో ఆ సమాచారం బయటకు వచ్చింది. వాటిలో డిజిటల్ సాఫ్ట్‌వేర్ కీస్, యూజర్ల చాట్ లాగ్స్ సైతం ఉన్నాయి. ఆ సంస్థ నుంచి చాలా సున్నితమైన డేటా ఓపెన్ ఇంటర్నెట్‌కు చేరిన విషయాన్ని గుర్తించాం' అని విజ్ బుధవారం తన బ్లాగ్ పోస్టులో పేర్కొంది. ఈ విషయంపై తన సంస్థ వారిని అప్రమత్తం చేసిన గంటలోనే



డీప్‌సీక్ డేటాను భద్రపరిచిందని విజ్ సహ వ్యవస్థాపకులు అమీ లుత్వాక్ తెలిపారు. అంతేకాక.. ఇది కనుగొనడం చాలా సులభతరమన్నారు. ఇక, విజ్ సంస్థ పేర్కొన్న విషయాలపై డీప్‌సీక్ ఇప్పటివరకు స్పందించలేదు. చైనాలోని హాంగ్జౌకు చెందిన ఏఐ రీసెర్చ్ సంస్థ డీప్‌సీక్. చైనాలోని ప్రముఖ యూనివర్సిటీల నుంచి గ్రాడ్యుయేట్లతో ఓ బృందాన్ని ఏర్పాటుచేసుకున్న ఈ సంస్థ.. తాజాగా ఆర్1 పేరిట ఏఐ మోడల్‌ను ఆవిష్కరించింది. ఇది పూర్తిగా ఉచితం. పూర్తి అడ్వాన్స్ ఏఐ మోడల్‌ను ఇలా పూర్తిగా ఉచితంగా అందిస్తుండడం విశేషం. దీన్ని వాడినవారు ఇతర ఏఐ మోడళ్లను కంపేర్ చేస్తూ.. మెరుగైన పనితీరు కనబరుస్తోందంటూ సోషల్‌మీడియాలో పోస్ట్ చేయడంతో డీప్‌సీక్ ఒక్కసారిగా ప్రాచుర్యంలోకి వచ్చింది. యాపిల్ యాప్ స్టోర్‌లో ఇప్పటికే అగ్రస్థానంలోకి చేరిన ఈ యాప్.. గూగుల్ ప్లేస్టోర్‌లోనూ నంబర్.1 స్థానంలో నిలిచింది. అమెరికాలోనే కాకుండా దాదాపు 51 దేశాల్లో డీప్‌సీక్ ప్లే స్టోర్‌లో అగ్రస్థానంలో ఉందని యాప్‌ఫిగర్స్ సంస్థ చెబుతోంది.

## ఘనంగా బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవం



**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 27**

ఛలో వరంగల్ ప్రోగ్రామ్ ని దృష్టిలో పెట్టుకొని ముందుగా జండా ఆవిష్కరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పూజారి వెంకట్ మండల సీనియర్ నాయకులు ఎట్టి ప్రసాద్ పాల్గొన్నారు. బీఆర్‌ఎస్ సర్పంచ్ మండల నాయకులు ఈసాల ఉపేందర్ మాడె లక్ష్మీనారాయణ చింత వెంకటేశ్వర్లు బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బోడు పోతుగంటి వీరభద్రం కొప్పురాయి ఈసాల వెంకట నర్సయ్య ఇంకా తదితరులు పాల్గొన్నారు. రామచంద్ర పేటలో జెండా ఆవిష్కరణ చేసుకొని అందరూ బస్సు ఎక్కి వరంగల్ రజతోత్సవ మహా బహిరంగ సభకు తరలి వెళ్లారు.

## ప్రజా బహిరంగ సభలను బహిష్కరించాలి రాజనాల శ్రీహరి పిలుపు

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 27**



టిఆర్‌ఎస్ కోట్ల డబ్బులు వృధా చేసి ఏమి సాధిస్తారు. ఒక పక్కన పొల్యూషన్ నిరంతరిం చాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సభలు చేస్తూ ఉంటే అని రాజకీయ పార్టీలు. మాత్రం సభలు నిర్వహించడం. బాధాకరం దీనివల్ల ఏమి సాధిస్తారని. రాజనాల శ్రీహరి రాజకీయ పార్టీలకు సూటి ప్రశ్న. సభలు ద్వారా మహిళలు రోడ్లపై లాగడం మద్యం సేవించి రోడ్డు ప్రమాదాలను గురవుతున్న. ట్రాన్స్పోర్టేషన్ ద్వారా పొల్యూషన్ పెరగడం. ప్రజలకు డబ్బులు ఇచ్చి. అవినీతిపరులను చేయడం ఫ్లెక్సీల వాళ్ళ పొల్యూషన్. మద్యం పంచడం ద్వారా వారి ఆరోగ్యాన్ని. పరం చేసుకోవడం వల్ల. ఏది సాధిస్తారు. అమెరికన్ చూసి. నేర్చుకోవాలి. బ్యాటరీ. బస్సుల ద్వారా. పొల్యూషన్ నియంత్రించాలి. కేంద్ర ఆలోచన ఉంది. ఇటువంటి రాజకీయాలు. నేను ఒకటే చెబుతున్న అని రాజకీయ పార్టీలు బహిరంగ సభలను. బహిష్కరించాలని నేను కోరుకుంటున్నా

## జర్నలిస్టుల శిభిరాన్ని వ్యక్తిగత అనుబంధంతో సందర్శించాను

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 27**



వరంగల్ తూర్పు నియోజకవర్గం వర్కింగ్ జర్నలిస్టుల ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా జరుగుతున్న దీక్షను మంగళవారం మాజీ మంత్రివర్యులు ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన జర్నలిస్టులతో తొమ్మిది రోజులుగా జరిగిన దీక్షల సమీకరణలఅడిగి తెలుసు కున్నారు. అనంతరం అయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లా పత్రికేయులతో వ్యక్తిగత సంబంధం ఉంది. ఆ అభిమానంతోనే జర్నలిస్టుల శిభిరాన్ని వ్యక్తిగత సందర్శించినట్లు తెలిపారు. దీక్షలు నిరసనలు శాంతియుతంగా చేయడం ప్రతీ ఒక్కరి బాధ్యత అని అన్నారు. జర్నలిస్టుల న్యాయం కోసం తమ వంతు సహాయ సహకారాలు చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులు

**తొలి సమయం వరంగల్ ఏప్రిల్ 27**

బీఆర్‌ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గన్ పార్కులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మరియు ట్యాంక్ బండ్ వద్ద ఉన్న ఆచార్య శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరియు పార్టీ నాయకులు.

## గ్రామీణ వైద్యుల వ్యాపార దృష్టి

**ప్రైవేట్ వైద్యుల తీరుతో ఆందోళన**

**నిజామాబాద్ :** ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు పొందకుండా గ్రామీ ణ ప్రాంతాల్లో వైద్యం చేస్తున్న ఆర్ఎంపిలు ప్రజల ప్రాణాల దీమదకు తెస్తున్నారు.ప్రాథమిక చికిత్సల వరకు వారు బాగానే పనిచేస్తు న్నారు. సకాలంలో వైద్యం అందించి ప్రాణాలు కాపాడుతున్నారు. అయితే కాసుల కక్కుర్తితో వచ్చీరాని వైద్యం చేయడం, సమీప ఆస్పత్రుకలు బ్రోకర్లుగా మారి పేదలను వంచిస్తున్నారు. ఇలా తమకు తోచిన విధంగా ప్రైవేట్ డాక్టర్లు దందాలకు తెరలేపారు. వేలాది రూపాయలు వైద్యం పేరిట దోచుకుంటూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. మరోవైపు ప్రైవేట్ ఆస్పత్రుల దోపిడీపై కఠిన చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం చెబుతోంది. ఈ దశలో జిల్లాల్లో కూడా ఆస్పత్రుల తీరుపై విమర్శలు వస్తున్నాయి. అక్రమంగా నిర్వహిస్తున్న క్లినిక్‌లపై జిల్లా వైద్యాధికారులు గతంలో ఓమారు మెరుపుదాడులు చేశారు.

# అడుగడుగున గులాబీమయం

**కెసిఆర్ మాటలకు ఫిదా అయిన జనం**

**ఈ సభతో కాంగ్రెస్కు ఎఫెక్ట్ ఉందా?**




**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 27**

తొర్రూరు నుండి ఎలుకతుర్తిలో జరుగు రజతోత్సవ మహాసభ కోసం ప్రజలు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రతి గ్రామం ప్రతి వాడ ప్రతి వార్డు నుంచి వందలాదిగా తరలి వెళుతున్న నాయకులు కేసీఆర్ మాటలకు ఒక్కసారి వింటే చాలు అని అడుగడుగున ఉత్సాహంగా తరలి వెళ్తున్న గ్రామ పట్టణ నాయకులు వందలాదిగా ఈ కెసిఆర్ సభతో రానున్న స్థానిక ఎలక్షన్లో మార్పు రానుందా? ఈ యొక్క సభతో కాంగ్రెస్ స్థానిక ఎలక్షన్లో సీట్లు గెలుస్తదా ప్రజల చూపు మొత్తం కేసీఆర్ వైపే ఉంది అడుగడుగున జనం ప్రతి గ్రామంలో గులాబీ జెండా ఎగురవేసి సంబరాలు చేసుకుంటూ బస్సులు ఎక్కి ఆటోలు ఎక్కి ట్రాక్టర్లతోని ఎడ్ల బండి మీద బైక్ల మీద ర్యాలీగా వెళుతున్న ప్రజలు

# చలో వరంగల్ సభకు కదిలిన 6వ డివిజన్ గులాబీ శ్రేణులు

**తొలి సమయం తొర్రూరు ఏప్రిల్ 27**



గులాబీ దళపతి కంకణబద్ధులై నిర్మాణంచేసిన గులాబీ పార్టీ భారత రాష్ట్ర సమితి ఏర్పడి 25వ సంవత్సరంలో అడుగుపెడుతున్న శుభ సందర్భంగా నేడు వరంగల్ ఎల్కతుర్తిలో నిర్వహించ తలపెట్టిన రజతోత్సవ సభను విజయవంతం చేయుటకు తరలిన గులాబీ శ్రేణులతో కలిసి పార్టీ జెండా ఆవిష్కరణ చేసిన తొర్రూరు మున్సిపాలిటీ 6వ డివిజన్ అధ్యక్షులు రాయిశెట్టి వెంకన్న, వారితో పట్టణ అధ్యక్షులు బిందు శ్రీనివాస్, మాజీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు శామకూరి ఐలయ్య, అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మంగళపెల్లి ఆశయ్య, రాయిశెట్టి ఉపేందర్, యాకేందర్, తోళ్ల కృష్ణ, నాగరాజు, వినయ్, దయాకర్, వెంకన్న, యాకయ్య, పెంటయ్య, చంద్రయ్య, మురళి, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ పెయింటర్స్ యూనియన్ తొర్రూరు మండల కమిటీ ఎన్నిక

**తొర్రూరు తొలి సమయం ఏప్రిల్ 27**



సీఐటీయూ జిల్లా నాయకులు బొల్లం అశోక్ ముఖ్యఅతిధిగా గౌరవ అధ్యక్షులు జమ్ముల శ్రీను ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మంగళపల్లి మధుకుమార్, కార్యదర్శి గా పందుల మహేష్, కోశాధికారీగా మంగళపల్లి నాగరాజు, ఉపాధ్యక్షులు దాసరి సైదులు, అనపురం మహేష్,సహాయ కార్యద ర్శులు వల్లల అశోక్, ఎల్పుగొండ శ్రీను,సలహా దారులుగా మహంకాళి చంద్రయ్య, గడ్డం శివ, బేతమళ్ళ కృష్ణ ఎన్నికైన్నారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మమీద నమ్మకం ఉంచి మమ్మల్ని ఎన్నుకు న్నందుకు సభ్యులందరికి ధన్యవాద ములు, మన పెయింటర్స్ యొక్క సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో కమిటీ సభ్యులు అశోక్, మురళి, విజయ్, శ్రీకాంత్, అనిల్, మురళి, కిరణ్, మల్లేష్,మురళి కృష్ణ,అఖిల్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## "భూభారతి- 2025 చట్టంపై విస్తృత ప్రచారం"

**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్ 27 :**



రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులలో సాంస్కృతిక సారథి బృందాలు కొమిరె వెంకన్న, మెరుగు రవీందర్ గౌడ్, గిద్దె రాంనర్సయ్య, బృందాలు విస్తృతంగా సామాన్య ప్రజలకు రైతులకు అర్థమయ్యే రీతిలో భూభారతి చట్టంపై తమ పాటల ద్వారా విస్తృత ప్రచారం కల్పిస్తున్నారు. రెవెన్యూ సదస్సులు ప్రారంభానికి ముందు రైతులను సమీకరించి రైతు వేదికలలో ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న భూభారతి చట్టం, ఆరు గ్యారంటీల పథకాల అమలు రాజీవ్ యువ వికాసం పథకం, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, గ్యాస్, రైతు భరోసా రుణమాఫీ, సన్న బియ్యం పథకం, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, చేయూత, మహాలక్ష్మి పథకం, ప్రభుత్వం చేపట్టిన అన్ని అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు తమ పాటలు, ఆటలు ప్రదర్శనల ద్వారా అందరిని ఆకట్టుకుంతున్నాయి

# మావోయిస్ట్ పార్టీతో కేంద్ర ప్రభుత్వం చర్చలు నిర్వహించాలి

**కర్రెగుట్ట ప్రాంతం లో కొనసాగుతున్న నరమేధాన్ని ఆపాలి**

**ఆదివాసి జాతిని హననం చేస్తున్న ఆపరేషన్ కగార్ ను ఆపాలి!!**

**సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్**

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 27**

మావోయిస్ట్ పార్టీ తో కేంద్ర ప్రభుత్వం శాంతి చర్చలు నిర్వహించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం కొమరారం గ్రామంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు లో భాగంగా సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ కొమరారం పంచాయతీ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కొమరారం పంచాయతీ కమిటి కార్యదర్శి కా!బానోత్ సంతు అధ్యక్షత వహించగా న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కా!తుపాకుల నాగేశ్వరరావు, ఇల్లందు మండల కార్యదర్శి కా!పొడుగు నరసింహారావు లు మాట్లాడుతూ చత్తీస్ ఘడ్ – తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో గల కర్రెగుట్ట గత నాలుగైదు రోజులుగా యుద్ధ క్షేత్రాన్ని తలపిస్తున్నది. ఈ సరిహద్దు ప్రాంతంలో నివాసం ఉంటున్న ఆదివాసి, గిరిజనులు తమ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని భయానక వాతావరణంలో మగ్గిపోతున్నారు. ఇప్పటికీ హెలికాప్టర్స్, డ్రోన్ ల ద్వారా దాదాపు 20 వేల మంది సాయుధ పోలీస్ బలగాలు అక్కడ తిష్ట వేయగా, ప్రతిరోజు ఎన్కౌంటర్స్ జరుగుతున్నాయి.గత రాత్రి నుండి పోలీసులు జరిపిన ఎదురు కాల్పుల్లో 40 మందికి పైగా మావోయిస్టులు, ఆదివాసీలు హతమైనట్లు ప్రసార,ప్రచార మాధ్యమాల్లో వార్తలు వస్తున్నాయి. ఈ అడవులన్నీ బాంబుల మోతలతో తల్లడిల్లుతున్నాయి. తెలంగాణ రాష్ట్రంలోని వెంకటాపూర్, వాజేడు, ములుగు ప్రాంతాల్లో నూ వేలాదిగా పోలీసు బలగాలు మోహరించి ఉన్నాయి. కర్రెగుట్ట పై ప్రాంతంలో ఇప్పటికే ఏర్పాటు చేసుకున్న రెండు బేస్ క్యాంపుల నుండి ఇటు తెలంగాణ, అటు చత్తీస్ ఘడ్ రాష్ట్రాల్లోని అడవి ప్రాంతాల్లో ముఖ్యంగా ఆదివాసులను వందలాదిగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అమాయకులైన వీరిని కాల్చి చంపి మావోయిస్టులుగా చిత్రించే ప్రమాదం ఉన్నది. కర్రేగుట్ట ప్రాంతం నుండి అన్ని రకాల సాయుధ పోలీస్ బలగాలని




వెంటనే ఉపసంహరించాలని, అరెస్టు చేసిన ఆదివాసి గిరిజనులని వదిలిపెట్టాలని, ఆపరేషన్ కగార్ ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపసంహరించుకోవాలని సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ కొమరారం పంచాయతీ కమిటీ డిమాండ్ చేస్తున్నది. మావోయిస్టులు ఇటీవలి కాలంలో శాంతి చర్చలకు తాము సిద్ధమని పదే పదే ప్రకటిస్తున్నా కేంద్ర ప్రభుత్వం అందుకు అంగీకరించకుండా మొండిగా వ్యవహారిస్తున్నది. పైగా నేడు కర్రేగుట్ట అడవుల్లో ఏనాడు లేని విధంగా నరమేధాన్ని కొనసాగిస్తున్నది. దేశ వ్యాపితంగా మావోయిస్టులతో కేంద్రం శాంతి చర్చలు జరపాలని మేధావుల, ప్రజాస్వామిక, ఆలోచనా పరుల నుండి పెద్ద ఎత్తున డిమాండ్ ముందుకొస్తున్న వాస్తవాన్ని ఇప్పటికయినా గుర్తేరిగి చర్చలకు కేంద్రం ముందుకు రావాలని మా పార్టీ డిమాండ్ చేస్తున్నది. వెంటనే కర్రెగుట్ట బేస్ క్యాంపులను ఎత్తివేయాలని కోరుతున్నది.కేంద్ర ప్రభుత్వం మావోయిస్ట్ లతో చర్చలు నిర్వహించాలని సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమం లో కొమరారం గ్రామ కార్యదర్శి మోతిలాల్, నర్సయ్య,మండల నాయకులు మూడు మాలు,జోగా క్రిష్ణ, సర్పంచ్ శ్రీను, రాజాలు, తుడుం శ్రీను, వెంకట్రాం,ధర్మ భద్రయ్య,పాపన్న, మల్లెల క్రిష్ణ, నాలి సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం మహబూబాబాద్ ఏప్రిల్27:**

రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన భూ భారతి' (ఆర్.ఓ.ఆర్) చట్టంతో రైతులకు విస్తృత ప్రయోజనాలు కలుగుతాయని, భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్. ఆదివారం సీరోలు మండలకేంద్రం లోని కాంపెల్లి రైతు వైదికలో ఏర్పాటుచేసిన సదస్సులో తెలంగాణ గీతం ఆలపించి, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ప్రదర్శించి, రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణవేణి, భూభారతి నూతన చట్టంలోని అంశాలు చదివి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ భూభారతి చట్టంపై, అందులో పొందుపర్చిన అంశాల గురించి కలెక్టర్ రైతులకు అవగాహన కల్పించారు. ఎలాంటి వివాదాలకు తావు లేకుండా రైతులకు సంబంధించిన భూములపై వారికి పూర్తి యాజమాన్య హక్కులు కల్పించేందుకు ప్రభుత్వం ఆనేక కొత్త అంశాలను పొందుపరుస్తూ ఈ నూతన ఆర్.ఓ.ఆర్ చట్టాన్ని తెచ్చిందని వివరించారు. భూమి హక్కుల భద్రత, భూ సమస్యల సత్వర పరిష్కారం, రైతుల మేలు కోసం చారిత్రక మార్పు దిశగా ఈ నూతన ఆర్ఓఆర్ చట్టం ఉపకరిస్తుందని, రైతుల భూములకు భరోసా కల్పిస్తుందని సూచించారు. భూ సమస్యలు కలిగిన రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని హితవు పలికారు. ఇతర ఏవైనా అంశాలు, సమస్యలను కూడా పరిశీలించి ఈ చట్టంలో చేర్చడం జరుగుతుందని తెలిపారు. నిర్ణీత కాల వ్యవధిలోపు వాటిని పరిష్కరిస్తారని అన్నారు. తమకు న్యాయం జరగలేదని భావిస్తే రైతులు ఆర్డీఓకు, అనంతరం కలెక్టర్ కు అప్పీల్ చేసుకోవచ్చని, ల్యాండ్ ట్రిబ్యునల్ లో కూడా అప్పీలు చేసుకోవచ్చని తెలిపారు. ఈ చట్టం ప్రవేశపెట్టిన ఏడాది కాలం లోపు భూ సంబంధిత సమస్యలపై అర్జీలు పెట్టుకునే అవకాశం కల్పించారని వివరించారు. ఆన్లైన్లో భూ భారతి పోర్టల్ ద్వారా కూడా దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందన్నారు. భూ సమస్యల పరిష్కారానికి రెండంచెల వ్యవస్థ ఉంటుందని, ఈ చట్టం ద్వారా రైతులకు వారి భూముల వివరాలతో కూడిన భూధార్ కార్డులను కేటాయిస్తారని తెలిపారు. భూ సమస్యలు తెలుసుకుని సులభతరంగా పరిష్కరించేందుకు భూభారతి చట్టం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. వ్యవసాయ భూములతో పాటు వ్యవసాయేతర, మిగతా అన్ని రకాల భూముల రికార్డులు రెవెన్యూ కార్యాలయంలో నమోదు అయి ఉంటాయని అన్నారు. ఇదివరకటి ధరణిలో రికార్డుల నిర్వహణ లేదని, ఇప్పుడు రికార్డుల నిర్వహణ ఉంటుందని, గతంలో ఏదైనా సమస్య పరిష్కారం కాకుంటే అప్పిల్ వ్యవస్థ లేదని సివిల్ కోర్టులను ఆశ్రయించాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆర్డీఓ, కలెక్టర్, సీసీఎల్ఏ స్థాయిలలో అప్పీల్ వ్యవస్థ ఉందని, ప్రతి అంశం భూభారతి పోర్టల్ లో ఉంటుందని, ఎవరైనా వారి భూములకు సంబంధించిన వివరాలను పరిశీలించుకోవచ్చని తెలిపారు. ఈ సందర్భంగా భూభారతి చట్టంలోని కీలక అంశాలైన భూ రికార్డులలో తప్పుల సవరణ, వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, వారసత్వంగా వచ్చిన భూములకు మ్యుటేషన్, ఇతర మార్గాల ద్వారా వచ్చిన భూమికి మ్యుటేషన్, సాదా బైనామాల క్రమబద్ధీకరణ, పట్టాదారు పాసు పుస్తకాలు, అప్పీల్ వ్యవస్థ, రివిజన్ అధికారాలు, గ్రామ రెవెన్యూ రికార్డులు, రికార్డుల నకలు పొందడం ఎలా అనే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు భూభారతి చట్టం ద్వారా పరిష్కారం లభిస్తుందని అన్నారు. ఈ సదస్సులో నూతన చట్టంపై సంస్కృతిక సారధి సభ్యులు పాడిన పాటలు రైతులను ఆకట్టుకున్నాయి, ఈ రెవెన్యూ సదస్సులో జిల్లా వ్యవసాయ శాఖ అధికారిని విజయనిర్మల, ఏడి సర్వే ల్యాండ్ ఏ.నరసింహమూర్తి, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస నారాయణమూర్తి,ఎంపిడిఓ ఎండి గౌస్, వ్యవసాయ శాఖ అధికారులు ఛాయ, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## వార్డులో గులాబీ జెండా ఆవిష్కరణ

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 27**



భారత రాష్ట్ర సమితి పార్టీ 24 వసంతాలు పూర్తిచేసుకుని 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంగా భారత రాష్ట్ర సమితి అధినేత రాష్ట్ర తొలి ముఖ్యమంత్రివర్యులు శ్రీ కేసీఆర్ గారి అధ్యక్షతన ఈరోజు ఎలుకతుర్తి లో జరగబోయే భారత రాష్ట్ర సమితి 25 వసంతాల రజతోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రతి నియోజకవర్గము నుండి భారీ స్థాయిలో పార్టీ శ్రేణులు పాల్గొనాలని భారత రాష్ట్ర సమితి పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఈరోజు ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డు నందు 16వ వార్డు ఇంచార్జ్,గిన్నారపు రాజేష్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రాచపల్లి శ్రీను గార్ల ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే శ్రీమతి హరిప్రియ నాయక్ గారు మరియు ఉమ్మడి ఖమ్మం జిల్లా భారత రాష్ట్ర సమితి వ్యవస్థాపక సభ్యులు దిండిగల రాజేందర్ గారు ముఖ్య అతిథులుగా పాల్గొని గులాబీ జెండాను ఆవిష్కరించడం జరిగింది.

## ఉద్యోగవిరమణ పొందుతున్న జియంలకు సన్మానం

**తొలిసమయం, ఇల్లందు. ఏప్రిల్ 27**



కొత్తగూడెం కార్పొరేట్ కార్యాలయంలో జి.యం(యం.పి.) మరియు జి.యం(యం.యస్) గా పనిచేస్తూ ఈ నెలలో పదవి విరమణ చేయనున్న మల్లెల సుబ్బారావు మరియు టి.సురేష్ బాబు గార్లను ఈ రోజు ఇల్లందు ఏరియా లోని జియం కార్యాలయం నందు జి.యం. వి.కృష్ణయ్య మరియు ఇతర ఉన్నతాధికారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా ఏరియా జి.యం. మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థ లో వివిధ హెూదాలలో పనిచేశారని, వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరిమన్నలను పొందారని, వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో యస్వోటు జియం రామస్వామి, ఏజీఎం ఐఈడీ గిరిధర్ రావు, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహరాజు, కోయగూడెం పి. ఓ. గోవిందా రావు, జెకె. ఓసీ పి. ఓ. కృష్ణ మోహన్, డిజిఎం (పర్సనల్) జీవి. మోహనరావు, డీజియం (సివిల్) రవికుమార్, ఇతర అధికారులు పాల్గొనారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101